మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

## ఎన్డీఏ కూటమికి పవన్ శుభాకాంక్షలు



2లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 144 శనివారం 15 – 11 – 2025 పేజీలు: 8 వెల: 4



# అభివృద్ధికి మార్గాలు ఇవే

- విశాఖ సీఐఐ సదస్సులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- పెట్టుబడులు, ఆవిష్కరణలే అభివృద్ధి ఇంజిన్లు అని స్పష్టం
- పరిశ్రమల కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధం
- ప్రకృతి వ్యవసాయం, ఆక్వా, అరకు కాఫీతో ఏపీకి గ్లోబల్ గుర్తింపు




మన గళం, విశాఖపట్నం : విశాఖపట్నంలో జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అనుసరించాల్సిన ప్రధాన దారులను వివరించారు. పెట్టుబడులు, ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే సమగ్ర అభివృద్ధికి పునాది స్తంభాలని ఆయన పేర్కొన్నారు. సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే కాకుండా, మేధో చర్చలు, అనుభవాల మార్పిడి, నూతన ఆలోచనల వేదికగా ఏర్పాటుచేసినట్టు సీఎం వెల్లడించారు. సౌదీ అరేబియా, రష్యా, యూకే, జపాన్, కెనడా సహా పలు దేశాల ప్రతినిధులు హాజరుకావడం ఈ సదస్సుకు అంతర్జాతీయ ప్రాధాన్యం తీసుకొచ్చిందని అభిప్రాయపడ్డారు. ప్రకృతి వ్యవసాయం, ఆక్వా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అరకు కాఫీ ఇప్పటికే అంతర్జాతీయ ఆర్గానిక్ ఉత్పత్తిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. రేర్ ఎర్త్ ఖనిజాల అన్వేషణ, నూతన సాంకేతికతలతో చేసే పరిశ్రమలతో భాగస్వామ్యం చేసేందుకు ఏపీ సిద్ధమైందని చెప్పారు. తీరప్రాంతం, గండికోట, అరకు వంటి ప్రాంతాలు పర్యాటక పెట్టుబడులకు అత్యంత అనుకూలమైనవని వివరించారు. సంప్రదాయ వృత్తులు, చేతిప నులను ప్రోత్సహించేందుకు 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను' ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సాంకేతిక ఆధారిత పరిపాలనను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా ఆయన వివరించారు. డేటా లేక్, రియల్‌టైమ్ డేటా వ్యవస్థలంతో త్వరిత నిర్ణయాలు తీసుకునే అవకాశాలు పెరిగాయని చెప్పారు. ప్రకృతి విపత్తులను అతి తక్కువ నష్టంతో ఎదుర్కొనే విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. యువతలో ఆవిష్కరణలను పెంపొందించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తోందని వివరించారు. రాష్ట్రానికి రాబోయే దశాబ్దాల్లో ఇవి బలమైన ప్రాతిపదికగా నిలుస్తాయని సీఎం నమ్మకం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉన్నట్టు చంద్రబాబు ప్రకటించారు. దేశ విదేశాల ప్రతినిధులు కలిసి మానవాళి సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందని, బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం దీని ప్రామాణికత అని అన్నారు. ఈ సదస్సులో ఆర్మేనియా, సింగపూర్, మారిషస్, నేపాల్, అంగోలా, వెనిజులా దేశాలకు చెందిన మంత్రులు, యునైటెడ్ నేషన్స్ ప్రతినిధులు పాల్గొనడం విశాఖ సదస్సు అంతర్జాతీయ స్థాయిని మరింత పెంచింది.

# ఎన్డీఏ కూటమికి పవన్ శుభాకాంక్షలు



- మోదీ, నితీశ్ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు
- అభివృద్ధి, పారదర్శక పాలనకే బీహార్ పట్టం కట్టిందని వ్యాఖ్య
- మోదీపై పెరుగుతున్న ప్రజాదరణకు ఇది సంకేతమని సత్యకుమార్ అంచనా
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

మన గళం, అమరావతి : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ విజయం దిశగా సాగుతుండటంపై ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాజకీయ ప్రతిస్పందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎన్డీఏ కూటమికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి, ఇది మోదీ–నితీశ్ నాయకత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, పారదర్శకత, మంచి పాలన కోరుకునే ప్రజల తీర్పు బీహార్‌లో స్పష్టంగా ప్రతిబింబించిందని ఆయన పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, బీహార్ ప్రజలు ఎన్నికల ద్వారా ఇచ్చిన ఈ బలమైన సందేశం దేశానికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ప్రధాని మోదీ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, భద్రతా రంగాల్లో చూపుతున్న నాయకత్వం ప్రజల మన్ననలు అందుకుంటోందని చెప్పారు. "ప్రజలు మంచి పాలన ఎవరితో పొందగలరో తీర్పు ద్వారా మరోసారి స్పష్టం చేశారు" అని పవన్ అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నింటితో పాటు, కూటమి కార్యకర్తల శ్రమను కూడా ఆయన ప్రశంసించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా బీహార్ ఫలితాలపై స్పందించారు. ఈ తీర్పు దేశ రాజకీయ గమనాన్ని సూచిస్తోందని తెలిపారు. మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులు దేశ ప్రజల్లో విశ్వాసం పెంచాయని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే బీహార్‌లోనూ 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం ఉంచుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ ఫలితాల నేపథ్యంలో ఎన్డీఏ దేశవ్యాప్త రాజకీయ ప్రభావం మరింత బలోపేతం అవుతుందన్న విశ్లేషణ వెలువడుతోంది. బీహార్‌లో వచ్చిన తీర్పు భవిష్యత్ ఎన్నికలపై కూడా ప్రభావం చూపొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు ఘన స్వాగతం

- విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ సహా పలువురు నేతల ఆతిథ్యం
- ఉపరాష్ట్రపతి పర్యటనకు విశాఖలో ప్రత్యేక ఏర్పాట్లు

మన గళం, విశాఖపట్నం : భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శుక్రవారం విశాఖపట్నానికి చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, విమానాశ్రయంలో స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆతిథ్యాన్ని అందించింది. ఈ స్వాగత కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్‌మోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఉపరాష్ట్రపతిని స్వాగతించారు. ఉపరాష్ట్రపతి పర్యటనను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నంలో అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. భద్రత, రవాణా, స్వాగత కార్యక్రమాలు సమన్వయంతో నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను నియమించారు. పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పలువురు రాష్ట్ర ప్రతినిధులతో సమావేశం కానున్నారు. విశాఖపట్నం అభివృద్ధి, సముద్రతీర నగర ప్రాధాన్యత, భవిష్యత్ కార్యక్రమాలపై కూడా చర్చలు జరగనున్నట్లు అధికార వర్గాలు తెలిపారు.




# ఎర్రచందనం అక్రమ రవాణాపై అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యవంతమైన పోరాటం

- స్మగ్లర్ల వాహనాన్ని వెంబడించి పట్టుకున్న అప్పినపల్లి గ్రామస్తులు
- గ్రామస్తుల ధైర్యాన్ని మెచ్చుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- "పవన్ కల్యాణ్ స్ఫూర్తి వల్లే చర్యలు తీసుకున్నాం" అన్న ప్రజలు




మన గళం, అమరావతి : చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ప్రజలు స్వయంగా ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలకు ప్రేరణగా అప్పినపల్లి గ్రామస్తులు శుక్రవారం ఉదయం స్మగ్లర్ల వాహనాన్ని వెంబడించి నిలువరించారు. అక్రమంగా రవాణా అవుతున్న ఎర్రచందనం దుంగలను అటవీశాఖకు అప్పగించడం ద్వారా గ్రామస్తులు ప్రజా భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచారు. తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో టవెరా వాహనం అనుమానాస్పదంగా దూసుకెళ్లడంతో అటవీ అధికారులు వెనకేసరుకుపోయారు. వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు మార్గమధ్యంలో దూకి పారిపోయగా, డ్రైవర్ వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ ముందుకు వెళ్లాడు. వెంటనే అధికారులు అప్పినపల్లి గ్రామస్తులకు సమాచారమిచ్చారు. సమాచారం అందిన వెంటనే గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించి ఆపివేయడంతో డ్రైవర్ కూడా భయపడి వాహనం వదిలి పారిపోయాడు. అనంతరం అటవీశాఖ అధికారులు, పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 10 ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. గ్రామస్థుల సహకారంతో దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనను అటవీ అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకురాగానే ఆయన అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యం, చొరవను అభినందించారు. ప్రజల సహకారంతో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు. "పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే దొంగలను నిలువరించాం" అని గ్రామస్తులు గర్వంగా తెలిపారు.

# సిఐఐ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల వెల్లువ

- పెట్టుబడుల లక్ష్యాన్ని విజయవంతంగా నెరవేర్చుతున్న ప్రభుత్వం
- వివిధ దేశాల పరిశ్రమల భాగస్వామ్యం రాష్ట్రాన్ని ఆకర్షిస్తున్నదని మంత్రి అచ్చెన్నాయుడు
- చంద్రబాబు –లోకేశ్ నేతృత్వంలో పెట్టుబడుల కొత్త దిశ



మన గళం, విశాఖపట్నం : విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో యేడాదికొకసారి కనిపించే పెట్టుబడుల జోరు ఈసారి మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పాలనలో పెట్టుబడిదారులు ధైర్యంగా ముందుకు వస్తున్నారని అన్నారు. సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంకా అనేక ప్రతినిధులతో కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను స్పష్టంగా ప్రదర్శించే వేదికగా ఇది నిలిచిందని చెప్పారు. విశాఖ సదస్సు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైందని అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని అనేక దేశాల పరిశ్రమలు, సంస్థలు ఆంధ్రప్రదేశ్‌పై ఆసక్తి చూపడం రాష్ట్ర సామర్థ్యాలను సూచిస్తోందని తెలిపారు. పెట్టుబడుల ద్వారా వచ్చే ఉపాధి, అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారీ మద్దతు అందించనున్నదని అన్నారు.

గత ప్రభుత్వంలో వైఫల్యాల కారణంగా రాష్ట్రం నుండి వెళ్లిపోయిన పెట్టుబడిదారులు ఇప్పుడు తిరిగి రావడం హర్షణీయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో రాష్ట్రం మళ్లీ పెట్టుబడులకు ప్రథమ గమ్యస్థానంగా ఎదుగుతోందని అన్నారు. పెట్టుబడులు రాష్ట్ర రాబోయే దశాబ్దానికి మార్గదర్శకంగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు. ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల చురుకుదనం విశాఖకు సిద్ధమైందని తెలిపారు. దేశ ఆర్థిక ప్రగతికి విశాఖ దిక్సూచిగా మారబోతోందని అచ్చెన్నాయుడు నమ్మకం వ్యక్తం చేశారు. సదస్సు మొదటి రోజు నుంచే కనిపిస్తున్న ఉత్సాహం రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి మంచి సూచికగా మారింది.

# భవన క్రమబద్ధీకరణకు సదవకాశం

- బీపీఎస్, ఎల్ఆర్‌యస్‌లను సమర్థవంతంగా అమలుపరచాలి
- అక్రమ నిర్మాణాలపై చర్యలు వేగవంతం
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పథకాల సదవకాశాన్ని కర్నూలు నగర పరిధిలో పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో సమర్థవంతంగా అమలుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అనుమతుల అర్జీలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా నిర్మించిన భవనాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిన నేపథ్యంలో బీపీఎస్, ఎల్ఆర్‌యస్ పథకాలను నిర్మాణదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్రమ కట్టడాలు, అనుమతికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 23 నాటికి ఎల్ఆర్ఎస్, మార్చి చివరి వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, ఆలోపు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని పేర్కొన్నారు.



ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. బీపీఎస్ పథకానికి 120 రోజుల్లోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీపీఎస్.ఏపీ.జీఓవీ.ఇన్ ద్వారా లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. జనవరి 1,1986 నుండి ఈ ఏడాది ఆగస్టు 31 లోపు జరిగిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణ బీపిఎస్ పథకం వర్తిస్తుందన్నారు. 60 గజాల్లోపు (జీ౦1) నివాస భవనాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలకు పీనలైజేషన్ రుసుముల్లో 25% రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50% రాయితీ ఉంటుందని వివరించారు. ఇందుకు యాజమాన్య హక్కు పత్రం, ఎన్కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్, అనుమతి ప్లాన్, భవనం పూర్తి చూపించే రెండు తాజా ఫొటోలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల డ్రాయింగ్లు అవసరమని చెప్పారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల విషయంలో బిల్ట్‌అప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, లైసెన్స్ కలిగిన స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని తెలిపారు. ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలు, వివాదాస్పద యాజమాన్యభూములు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించిన భవనాలు, తీర ప్రాంత నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ వై.వి. రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# సంపతి ఎల్లారెడ్డికి నివాళి




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని బళ్ళారి చౌరస్తా దగ్గర ఉన్న సంపత్ నగర్ లో డెంటల్ డాక్టర్ లక్ష్మీ రెడ్డి గారి తండ్రి రిటైర్డ్ వీఆర్వో సంపతి ఎల్లారెడ్డి మరణించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అక్కడికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంపతి ఎల్లారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా

- త్వరితగతిన ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి
- ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం
- కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నిర్వహించిన వీడియో సమావేశానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ ఆర్వో, బూత్ ఏజెంట్లు హాజరయ్యారు. ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వీడియో సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ 2002, 2025 ఓటర్ల మ్యాపింగ్, రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల ఎస్ఐఆర్ పనితీరుపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్వో విశ్వనాథ్ మాట్లాడుతూ 2002, 2025 ఓటర్ల ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా, తప్పుల్లేకుండా బూత్ స్థాయి యాప్‌లో బీఎల్‌వోలు పూర్తిచేయాలని సూచించారు. ఓటరు కుటుంబ సభ్యుల వివరాల నమోదు (ప్రోజనీ) కూడా బూత్ స్థాయి యాప్‌లో తప్పనిసరిగా చేర్చాలని తెలిపారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో అశ్రద్ధ వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం బీఎల్‌వోలపై చర్యలు తీసుకుంటామని ఆర్వో స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఉప తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ కి గణవిజయం అందించి కు పట్టం కట్టిన బీహార్ ప్రజలు





మన గళండోన్ భారత దేశం కోసం అహర్నిశలు పనిచేస్తూ, ప్రపంచంలో ఉన్న దేశాది నేతలకు ప్రియతములు అయిన నరేంద్ర మోడీ మీద నమ్మకం తో బీహార్ ప్రజలు ఎన్నికల్లో అందించిన విజయం చుస్తే మోడీ మీద ఉన్న అభిమానం నమ్మకం ప్రత్యేకంగా కనపడుతుంది. బీజేపీ ఆంధ్రప్రదేశ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి అన్నారు. ఈ విజయోత్సవం పురస్కరించుకొని డోన్ లో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలసి స్వీట్లు పంచుకొని ఆనందం పంచుకున్న బీజేపీ నాయకులు ప్రజలు చాలా స్పష్టంగా చెబుతున్నారు ప్రస్తుత పరిస్థుతులలో నరేంద్ర మోడీ నాయకత్వం లేకుంటే దేశం ఆర్థిక సంక్షోభం లో కానీ ఉగ్రవాదం లో కానీ ఊహ కు అందని నష్టం జరిగేది అని అన్నారు, పక్కన ఉన్న దేశాలు మన దేశం పై కుట్రలు పనుతున్నారు అయినప్పటికీ వాటిని సమర్థవంత గా తిప్పికొడుతూ దేశాని అభివృద్ధి పదం లో నడిపిస్తున్న మోడీ కి బీహార్ ప్రజలే కాదు దేశం లో ఉన్న ప్రజలు అందరు కూడా మోడీ వెంట నడుస్తారు అని అన్నారు, ఇంతటి ఘనవిజయం అందించిన బీహార్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఓబీసీ హాస్టల్ కన్వీనర్ అవుకు వెంకటేశ్వర్లు, ఆర్మీ రామయ్య , కిసాన్ మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నాయుడు, ఉమ్మాజి రావు, కమలేష్, నారాయణ, లారీ నాయుడు మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం


- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజారోగ్య పరిరక్షణే నగరపాలక సంస్థ ప్రధాన ధ్యేయమని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య సేవలను మరింత పటిష్టం చేయడంలో భాగంగా శుక్రవారం పాత బస్టాండ్ ప్రాంతంలో పారిశుద్ధ్య సిబ్బందికి డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య వ్యవస్థను పటిష్టం చేయడానికి కొత్త డస్ట్‌బిన్‌ల కొనుగోలు చేపట్టామని, ఇప్పటివరకు 3,205 డస్ట్‌బిన్‌లు అందినట్లు తెలిపారు. ఇవి నగరంలోని ప్రతి మైక్రో ప్యాకేట్‌కు అవసరాన్ని బట్టి ఆరు చొప్పున పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మొత్తం 490 మైక్రో ప్యాకేట్‌ల పరిధిలో పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగు పరిచేందుకు సిబ్బందికి పనిముట్లు, అవసరమైన సాధనాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# వసతుల కల్పనకు సహకారం

- ప్రెస్ క్లబ్ ఏర్పాటు అభినందనీయం
- పాత్రికేయులు ఐకమత్యంగా మెలగాలి
- కర్నూలు త్రీటౌన్ సీఐ శేషయ్య



మనగళం, కర్నూలు సిటీ : ఎన్నో ఏళ్లకు ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు అభినందనీయమని, వసతుల కల్పనకు తనవంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని కర్నూలు త్రీటౌన్ సీఐ శేషయ్య పేర్కొన్నారు. కొందరు దుండగులు ఇటీవల ప్రెస్ క్లబ్ కార్యాలయాలనికి సంబంధించి విద్యుత్ కనెక్షన్ ను ధ్వంసం చేసిన నేపథ్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ గుప్త ఆహ్వానం మేరకు శుక్రవారం సీఐ శేషయ్య ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని కలియతిరాగారు. పరసరాలను పరిశీలించిన సీఐ కొంతమేర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సీఐ శేషయ్య మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు సంతోషకరమన్నారు. ప్రత్యేకించి యదార్థవాది సీనియర్ పాత్రికేయుడు సత్యనారాయణ గుప్త కృషి అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు జర్నలిస్టు యూనియన్ల ఏళ్లతరబడి పోరాటం చేస్తున్నాయని తెలిసిందని, ఎట్టకేలకు విలేకరుల కోరిక తీరిందని సంతోషం వ్యక్తం చేశారు. సత్యనారాయణ గుప్త పట్టుదలను అభినందిస్తున్నానని చెప్పిన సీఐ ఇది పాత్రికేయుల విజయం అన్నారు. అన్నిచోట్ల విభేదాలు అనేవి సర్వసాధారణమని, అయితే విలేకరుల కోసం ఏర్పాటైన ప్రెస్ క్లబ్ విషయంలో ఐక్యత చాటుకుని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు సంతోషకరమైనప్పటికీ వసతులలేమి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రెస్ క్లబ్ కు సంబంధించి వసతుల కల్పనకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. విలేకరులు ఐకమత్యంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే వార్తలురాస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా సీఐ శేషన్న సూచించారు.

**అడగకుండానే... సీఐ శేషయ్య సీసీ కెమెరాలు విరాళం**

తాను ఏమాత్రం అడకుండానే త్రీటౌన్ సీఐ శేషయ్య ప్రెస్ క్లబ్ కార్యాలయానికి సీసీ కెమెరాలు విరాళంగా ఇచ్చారని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ గుప్త తెలిపారు. ఎవ్వరినీ విరాళాలు అడక్కూడదనేది తన నిర్ణయమని, సొంతంగా ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నాని చెప్పారు. చాలామంది విరాళాలు సేకరించాలని తనకు సూచించారని, అయితే తాను ఒప్పుకోలేదన్నారు. మనకు (విలేకరులు) దాతలు తమవంతుగా స్వచ్ఛందగా సహకారం అందజేయాలే తప్పా మనం అడక్కూడదనేది తన ఉద్దేశ్యమన్నారు. కొందరు దాతలు ఇప్పకే కుర్చీలు, ఫ్యాన్ లు, ఎలక్ట్రిక్ పరికరాలు అందజేశారని గుర్తు చేశారు. అయితే ప్రెస్ క్లబ్ కు సంబంధించిన ఎలక్ట్రిక్ పరికరాలను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన నేపథ్యంలో త్రీటౌన్ పోలీసులు ప్రెస్ క్లబ్ ను పరిశీలించారని గుర్తు చేశారు. అయితే ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఏకంగా సీసీ కెమెరాలను సీఐ శేషయ్య విరాళంగా ఇవ్వడం చాలా సంతోషన్నిచ్చిందని ఈ సందర్భంగా సత్యనారాయణ గుప్త కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పెద్దయ్య, కరణ్, సత్యనారాయణ, వర ప్రసాద్, సుజాత, చంద్రశేఖర్ పాల్గొన్నారు




# ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన మాధవ్



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సాదరంగా స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే భాగస్వామ్య సదస్సును ప్రారంభించేందుకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కు ఎయిర్ పోర్టులో పీవీన్ మాధవ్ స్వాగతం పలికారు.

## బస్సు దుర్ఘటన బాధితులతో మాట్లాడిన జడ్జి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ చిన్న టేకుర్ గ్రామం సమీపంలో జరిగిన ఘోర బస్సు దుర్ఘటనకు గురైన బాధితులతో శుక్రారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బాధితులు, కుటుంబ సభ్యులు, బంధువులకు న్యాయ సంబంధమైన సలహాలు, ఉచిత న్యాయ సహాయము, నష్టపరిహారం తదితర సమస్యలు పరిష్కరించడం కొరకు వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బాధితులకు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే నేరుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, లేదా టోల్ ఫ్రీ నెంబర్. 15100 ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాది అధికార సంస్థ ఎల్లప్పుడు బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.

## సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ లో పాల్గొన్న ఎంపీ నాగరాజు




మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సంయుక్తంగా విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 30 వ సి.ఐ.ఐ పార్టనర్షిప్ సమ్మిట్ లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో పాల్గొన్న పలువురు కేంద్ర మంత్రులు, వ్యాపారవేత్తలతో సమావేశమైన ఎంపీ సమ్మిట్ పై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులే లక్ష్యంగా సిఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



మనగళం, కర్నూలు సిటీ : డాక్టర్లు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆసుపత్రి అడిషనల్ డీ ఎంఈ, సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు సూచించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రోగులతో ఆయన మాట్లాడారు. వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఎఫ్ ఆర్ ఎస్, రిజిస్టర్, సమయపాలన తదితర విషయాలను పరిశీలించారు. విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డా.వెంకటరమణ, డిప్యూటీ ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ పద్మజ, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుబ్రహ్మణ్యం, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డా.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు లో ఆక్రమణలు ఉండకూడదు

**- జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : వాటర్ బాడీస్ (నీటి వనరులు, చెరువులు)లో ఆక్రమణలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అధికారులను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరులు మరియు చెరువు ల ఆక్రమణ లకు సంబంధించి జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాటర్ బాడీస్ లో ఆక్రమణలు ఏమైనా జరిగిన ట్లయితే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆక్రమణలు ఏమైనా జరుగుతు న్నట్లయితే ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి, వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచే యాలన్నారు. సమావేశం లో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిపిఓ భాస్కర్ , కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మనగళం, కర్నూలు క్రైం : ఈ మధ్యకాలంలో కొన్ని మోసపూరిత వ్యక్తులు, బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు , తక్కువ వడ్డీ కి లోన్స్ , క్రెడిట్ కార్డులు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ఆన్లైన్ లింక్స్ , ఫోన్లో కాల్స్ లేదా సందేశాల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని అడుగుతారని, జీఎస్టీ చార్జెస్ వంటి పేర్లతో ముందుగా డబ్బు చెల్లించమని ఒత్తిడి చేస్తారన్నారు.

డబ్బులు చెల్లించిన తర్వాత లోన్ లేదా క్రెడిట్ కార్డ్ ఇవ్వకుండా మోసాలు చేస్తారన్నారు. అపరిచితులు ఫోన్లో, మెసేజ్ ద్వారా లేదా ఆన్లైన్ ద్వారా లోన్స్ , క్రెడిట్ కార్డ్స్ ఆఫర్స్ ఇస్తే నమ్మవద్దన్నారు. కొన్ని కంపెనీలు ముందుగా ప్రోసెసింగ్ ఫీజు, జీఎస్టీ, సర్వీస్ ఛార్జెస్ పేరుతో డబ్బు అడుగుతుంటే వారిని నిర్భయంగా తిరస్కరించాన్నారు. బ్యాంకు వెబ్సైట్ లేదా అప్లికేషన్ ద్వారా మాత్రమే లోన్, క్రెడిట్ కార్డ్ కోసం అప్లై చేయలన్నారు. ఎప్పుడూ మీ వ్యక్తిగత సమాచారాన్ని (ఓటీపీ, పాస్వర్డ్, పిన్) ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏపీకే ఫైల్స్ ఇన్ స్టాల్ చేయొద్దు, అపరిచిత లింక్స్ క్లిక్ చేయొద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసం ఎదుర్కొంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయాని జిల్లా ఎస్పీ సూచించారు.

# అబ్జర్వేషన్ హోమ్ లో బాలల దినోత్సవం




మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలు లోని అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ లో సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సదస్సులో జిల్లా జడ్జి చట్టంతో వివేదించబడిన బాలలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారికీ సంబంధించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయము గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందుటకు అర్హులని తెలిపారు. అనంతరం బి. లీలా వెంకట శేషాద్రి, జెజెబి జడ్జి అపర్ణ, మెంబెర్స్ కలిసి బాలుర హోమ్ కు ఎలక్ట్రిక్ గీజర్, పిల్లల భోజనానికి ప్లేట్స్, గ్లాస్స్ డొనేట్ చేశారు. లీగల్ ఎయిడ్ న్యాయ వాదులు లక్ష్మీనారాయణ, మహేశ్వరి బాలుర అబ్జర్వేషన్ హోమ్ కు 12 కుర్చీలను డొనేట్ చేశారు. కార్యక్రమంలో జూవే నైల్ జస్టిస్ బోర్డు జడ్జి అపర్ణ, మెంబెర్స్ సునీత, మాధవి, డీపిఓ దివాకర్, సిడబ్ల్యుసి చైర్మన్ జుబేదాబేగం, మెంబెర్స్, న్యాయవాదులు లక్ష్మీనారాయణ, మహేశ్వరీ,లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

**- మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు**



మనగళం, కర్నూలు సిటీ : దివంగత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ 136 వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ప్రధాన మంత్రిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దేశాన్ని అనేక సంక్షోభాల నుండి గట్టెక్కించారన్నారు. నెహ్రూకు చిన్న పిల్లలంటే అమితమైన ప్రేమ అని, అందుకే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, ఏపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డాక్టర్ సెల్ అమరేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు సత్యరాజు, నాయకులు షేక్ మాలిక్ బాషా, వసిబాషా, రంగస్వామి, బీటీ స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం





మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా గ్రంథాలయసంస్థ, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంబించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ప్రవేటు విద్యాలయాల అధిపతి డాక్టర్ కే వీ సుబ్బారెడ్డి పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. తదుపరి గాడిచెర్ల హరిసర్వోత్తమరావు రావు విగ్రహానికి పూలమాల తో అలంకరించారు. తదనంతరం విద్యార్థులచే ప్రారంభ ర్యాలీ కి జెండా ఊపారు. తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేశఆరు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయం మీటింగ్ హాలులో శారదా ప్రభుత్వ సంగీత విద్యార్థులచే నృత్య ప్రదర్శన తో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కే వీ సుబ్బారెడ్డి, చంద్ర శేఖర కల్కుర,సెక్రటరీ పెద్దక్క, సహాయ గ్రంథాలయాధికారి గోవిందరెడ్డి, కేజీ గంగాధర రెడ్డి,, పి మద్దిలేటి, రాయపాటి శ్రీనువాసులు, నాగరాజు హాజరయ్యారు. కార్యక్రమానికి పెద్దక్క అధ్యక్షత వహించారు. జవహర్లాల్ నెహ్రూ, గ్రంథాలయ ఉద్యమ నాయకులు గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణయ్య ,యస్ ఆర్ రంగనాథన్,పాతూరు నాగభూషణం చిత్రపటాలకు పూలమాలంకరణ చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ లు వజ్రాల గోవిందరెడ్డి,యస్ బాషా,సీనియర్ అసిస్టెంట్ యన్ మగ్బుల్ బాషా పి రేణుక,పి.నషీమాబి,ఈశ్వరమ్మ,నాగ బాస్కర్,ఉమ,తదితరులు విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు



మన గళం కోడుమూరు: సిపిఐ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైన కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య నేడు సిపిఐ కర్నూలు జిల్లా సమితి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్ బాబు, కోడుమూరు సిపిఐ పట్టణ కార్యదర్శి శేషుకుమార్, ఎమ్మిగనూరు ఏఐ ఎస్ఎఫ్ మాజీ నాయకులు ఆశీఫ్, మరియు పాత్రికేయుల బృందం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కు ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మా పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అలాగే ఎటువంటి సమస్య వచ్చినా ప్రజలు నేరుగా సిపిఐ పార్టీ ప్రతినిధులను కలవచ్చని ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# కార్తీక వనభోజనాలు



మనగళం శ్రీశైలం : కార్తీకమాసోత్సవాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ రోజు ( 14.11.2025) కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ( కార్తీకవనభోజనాలు) నిర్వహించింది. ఆలయ ఈ శాన్యభాగంలోని రుద్రవనంలో (రుద్రాపార్కులో) ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ వనసమారాధనలో (వనభోజనాలలో) శ్రీశైలదేవస్థానం అన్నీ విభాగాల అధికారులు, పలువురు సిబ్బంది కుటుంబసమేతంగా పాల్గొన్నారు. అదేవిధంగా పలుస్థానిక ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు. కార్యక్రమములో ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రుద్రవనములోని ఉసిరిచెట్టుకు సంప్రదా యబద్ధంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమములో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మరియు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ వైదికసంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా మరియు ఆలయ సంప్రదాయాలపై అందరికి అవగాహన కల్పించాలనే భావనతో ఈ వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంప్రదా యబద్ధంగా వనభోజనాలు చేయడం వలన విశేషఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ శ్రీశైలమహాక్షేత్రంలో వనభోజనాలు ఆచరించడం వల్ల మరింత ఫలితం లభిస్తుందన్నారు. శ్రీశైలాన్ని క్షేత్రంగానే కాకుండా గొప్పతీర్థంగా కూడా మన పురాణాలు పేర్కొన్నాయన్నారు.ఈ క్షేత్రం ఎన్నో తీర్థాలకు నిలయమన్నారు. శ్రీశైల మహాక్షేత్రానికి అనాది క్షేత్రం అనే ప్రసిద్ధి ఉందన్నారు. యుగయుగాలుగా ఈ క్షేత్రం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. భూ మండలానికి నాభిస్థానంగా ఈ క్షేత్రం పేర్కొనబడిందని, అందుకే మనం ఆచరించే వైదిక కార్యక్రమాలు, పూజాదికార్యక్రమాలలో చెప్పే సంకల్పంలో మన ఉనికిని శ్రీశైలక్షేత్రాన్ని కేంద్రంగా చేసుకుని చెప్పడం జరుగుతుందన్నారు.

# ఉపాధ్యాయులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి





మనగళం, నంద్యాల: విద్యార్థుల భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులతో కలిసి పదవ తరగతి ఫలితాలు, విద్యార్థుల హాజరు, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, అపార్ ఐడి తదితర అంశాలపై ఉపాధ్యాయులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్–ఎస్ఏ పీఓ ప్రేమనాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల విద్య, ప్రవర్తన, పరిశుభ్రత, సామాజిక నైపుణ్యాల పెంపుదల తదితర అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఉపాధ్యాయుల శ్రద్ధతోనే సాధ్యమవుతాయని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, సహ విద్యార్థులతో ఎలా మెలగాలి, గురువులను గౌరవించడం, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు వంద శాతం హాజరు నమోదు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. మన పరిసరాలను అపరిశుభ్రం చేస్తే కండక్ట్ రూల్స్ ప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రతి పాఠశాలలో శుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, దాని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో పచ్చదనం పెంచడానికి విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను కూల్చి వేతకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంఈఓలను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల భవితవ్యం చాలా కీలకమని వారి చదువు పట్ల ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలన్నారు. డిసెంబర్ 5వ తేది నాటికి సిలబస్ పూర్తిచేసి, తర్వాత రివిజన్ పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాను రాష్ట్రంలో టాప్ స్థానం దక్కేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పదవ తరగతి పాస్ శాతం ఎంత లక్ష్యంగా పెట్టుకున్నారు?" అని కలెక్టర్ అడగగా, ఉపాధ్యాయులు వంద శాతం ఉత్తీర్ణతతో జిల్లా టాప్%–%10లో నిలపడమే మా లక్ష్యమని చెప్పారు. మధ్యాహ్న భోజన నాణ్యత, అపార్ ఐడీ పోర్టల్ పని పురోగతి, విద్యార్థుల సమాధానపత్రాల కరెక్షన్ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చేనెల జరగనున్న మెగా పేరెంట్స్%–%టీచర్స్ మీటింగ్‌కు పూర్తిస్థాయిలో సిద్ధమవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. డీఈఓ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థిని విద్యావంతునిగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ఉన్నతస్థానంలో నిలవాలని, విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా ప్రతీ పాఠశాలలో సౌకర్యాల మెరుగుదలపై దృష్టిసారించాలని సూచించారు.

# బిఎల్వోలుకు అవగాహన కల్పిస్తున్న తహసిల్దార్ శ్రీనివాసులు...

నందవరం నవంబర్ 14 మన గలం న్యూస్ : నందవరం మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ

ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ . రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఉపయోగించి ప్రజలు తమకు నచ్చిన నేతను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటారు. స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయడం పరిపాలనలో ముఖ్య బాధ్యత. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అవసరమైన అధికార యంత్రాంగాన్ని ఎన్నికల కమిషన్ నియామకం కొన్ని నెలల ముందే సన్నద్ధం చేస్తుంది. ఓటరు నమోదు నుంచి అభ్యర్థుల నామినేషన్లు, ప్రచారాలు, పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని ఘట్టాల్లో అధికార యంత్రాంగం కీలకంగా వ్యవహరిస్తుంది

బిఎల్వో అంటే బూత్ లెవెల్ , ఇది ఓటర్ జాబితాలను సరిచేయడం, కొత్త ఓటర్ల నమోదు చేయడం, ఓటరు గుర్తింపు కార్డులను అందించడం వంటి ఎన్నికల విధులను నిర్వహించే ఒక వ్యక్తి. ఈ అధికారి ఎన్నికల ప్రక్రియలో చాలా కీలకమైన పాత్ర పోషించాలి . **బిఎల్వో బాధ్యతలు**

ఓటరు జాబితాల నిర్వహణ: అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉన్నారని నిర్ధారించుకోవడం, చనిపోయినవారి పేర్లను తొలగించడం, ఓటరు జాబితాలను ఎప్పటికప్పుడు సరిచేయడం ఈ అధికారి ప్రధాన విధి.

కొత్త ఓటర్ల నమోదు: కొత్తగా అర్హత సాధించిన వారికి ఓటరుగా నమోదు చేయించడం, ఫారమ్ 6, 7, 8 వంటి వాటిని స్వీకరించడం వంటి పనులు చేస్తారు. ఓటరు గుర్తింపు కార్డులు. గుర్తింపు కార్డులు ప్రజలకు అందేలా చూడటం ఎన్నికల ప్రచారం: ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తెలియజేయడం, ఎన్నికల ప్రచారంలో సహాయం చేయడం వంటివి చేస్తారు ప్రాముఖ్యత ఎన్నికల ప్రక్రియలో %దీూూ% లు చాలా కీలక పాత్ర పోషిస్తారు. వారి నిబద్ధతతో కూడిన పనితీరు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా మరియు సక్రమంగా



జరగడానికి బిఎల్వోలు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంటు మరియు ఇతర డిపార్ట్మెంట్లు పాల్గొనడం జరిగింది.



# నేడు అయ్యప్ప స్వామి ఆలయంలో కలశాల ప్రతిష్ట.. వెంకటరమణ నాయక్.

మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు పట్టణంలో వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు శనివారం ఉదయం గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి, మాలిక పురుత్తమ ఆలయాలకు కలశ ప్రతిష్ట , ద్వార పాలకులకు ప్రాణప్రతిష్ట కార్యక్రమం చేస్తున్నట్లు ఆలయ గురుస్వాములు వెంకట రమణా నాయక్, టైలర్ సుబ్బయ్య శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా వెలసిన అయ్యప్ప స్వామి గుడి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం సాయంత్రం పదునెట్టంబడి పూజ ,ఆదివారం గ్రామస్తులందరికీ అయ్యప్ప స్వామి వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు, మాలధార స్వాములు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొవ్వూరు మద్దయ్య, మద్దిలేటి గౌడ్, వెంకటేష్ గౌడ్, గుడిపాటి రామకృష్ణ, ఆకుల వెంకటయ్య, రంగస్వామి గౌడ్, మేకల శ్రీనివాసులు, ఈడిగ సూరి, సద్దల రమణ, నీరుకట్టు శ్రీను తదితర సభ్యులు పాల్గొన్నారు.



# అరికట్ల సుంకిరెడ్డి మృతి బాధాకరం :చల్లా విక్రాంత్ రెడ్డి



మన గళం కోవెలకుంట్ల : చల్లా కుటుంబానికి ఆప్తులు, శ్రేయోభిలాషులు,కోవెలకుంట్ల మండలం,భీమునిపాడు గ్రామానికి చెందిన అరికట్ల సుంకిరెడ్డి గురువారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందారన్న వార్త తనను తీవ్రంగా కలచి వేసిందని వైఎస్ఆర్సిపి యువ నేత చల్లా విక్రాంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం భీమునిపాడు గ్రామానికి చేరుకొని సుంకిరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా చల్లా కుటుంబం తరపున అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది.

# విద్యుత్ అంతరాయం...

మన గళండోన్ డోన్ బేతంచర్ల నేషనల్ హైవే పనులు జరుగుతున్నందున 11 %ఎఙ% లైన్ షిఫ్టింగ్ కారణంగా డోన్ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్, డిగ్రీ కాలేజ్,దొరపల్లి ఫ్యాక్టరీలు, కొండపేట,చాకిరేవుమిట్ట,గుత్తి రోడ్డు సిపిఐ ఆఫీస్, రైల్వే స్టేషన్, ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల గంటల వరకు కరెంటు ఉండదు.యు కొత్తపల్లి సబ్‌స్టేషన్ నందు మరమ్మతులు కారణంగా ఈ కొత్తపల్లి ఫీడర్ మరియు దేవరబండ ఫీడర్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు ఉండదని రైతులకు ఇచ్చే త్రి ఫేస్ కరెంటు తెల్లవారుజామున 5 గంటల నుంచి 10 గంటల వరకు మరియు 12 గంటల నుంచి 4 గంటల వరకు ఇవ్వడం జరుగుతుంది. జగదుర్తి సబ్ స్టేషన్ కి వచ్చే వెల్దుర్తి 33 కెవి లైన్ మరమత్తులు కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు ఉండదని అలాగే రైతులకు త్రీఫేస్ కరెంట్ తెల్లవారుజామున 5 గంటల నుంచి 10 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర మరియు ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు. ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

– వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి





మనగళం, కల్లూరు అర్బన్ : ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కూటమి సర్కార్ పేదలకు వైద్య విద్య దూరం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 29వ వార్డులో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి సర్కార్ తీరును ప్రజలకు కాటసాని వివరించారు. ప్రభుత్వ తీరును ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని, వైద్య కళశాలలను కాపాడుకోవాలని కాటసాని ప్రజలను కోరారు. వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్య, విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత సీఎం చంద్రబాబు వాటిని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని, మహిళకు ఇచ్చిన హామీలను చేయలేదని విమర్శించారు. ఈనెల 12న నిర్వహించిన ప్రజా ఉద్యమం కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి.







( ఆలూరు మనగళం ): భారతదేశం మొదటి ప్రధాని జహహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవ సందర్భంగా ఆలూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి విద్యార్థులతో సమావేశం అయ్యారు. వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు చదువును మించిన ఆయుధం మరొకటి లేదు అన్నారు. కటిక పేదరికంలో ఉన్న కుటుంబాలను సైతం మార్చగల శక్తి ఒక చదువుకు మాత్రమే ఉంది అని విద్యార్థులకు వివరించారు. గురువులను మరియు తల్లి తండ్రులను ప్రతి విద్యార్థి గౌరవించాలి. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థుల అందరికి స్వీట్ అండ్ చాక్లెట్స్ ఇచ్చి బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వైకుంఠం అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు జి.వి.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా జరిగిన బాలల దినోత్సవ వేడుకలు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు స్థానిక జి.వి.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం హై స్కూల్లో ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు అధ్యక్షతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదట జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ప్రసంగిస్తూ మన భారత ప్రథమ ప్రధాని నెహ్రూ జీవితం మనందరికీ ఆదర్శమని సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ సకల సౌభాగ్యాలను వదులుకొని దేశ స్వాతంత్రం కోసం సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని తెలిపారు. నెహ్రూ కు బాలలు అంటే ఎంతో ప్రేమ కలిగి ఉన్నందున ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు హుందాతనానికి, ఆత్మగౌరవానికి, ఆత్మీయత అనురాగాలకు మారుపేరు నెహ్రూ అని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు




ప్రసంగాలు, అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న, ఎస్ఎంసి చైర్మన్ విశ్వేశ్వరయ్య స్వామి.




( ఆలూరు మనగళం ): ఆలూరు మండల కేంద్రంలో బాలల దినోత్సవం మరియు జహహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆలూరు ఏపీ మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల)లో స్కూల్ మానేజ్మెంట్ కమిటీ (విద్య కమిటీ) చైర్మన్ విశ్వేశ్వరయ్య స్వామి మరియు వైస్ చైర్మన్ తుంబలబీడు వెంకటేష్ విద్యార్థులతో సమావేశం అయ్యారు. చైర్మన్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువు మాత్రమే ఉన్నత స్థాయిలో ఉంచుతుంది. భావిభారత భవిష్యత్తు మార్చగల శక్తి ఒక చదువుకు మాత్రమే ఉంది అన్నారు. చదువు, సంస్కారంతో గురువులకు తల్లి తండ్రులకు మంచిపేరు తీసుకురావాలి అని కోరారు. చదువులో మరియు ఆటల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు అందరికి స్వీట్ మరియు చాక్లెట్స్ ఇచ్చి బాలల దినోత్సవం శుభాకాంక్షలు



తెలియజేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.ఎం వీరేష్, మంజుల మేడం, శంకరయ్య, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు ఎక్కువగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

మనగళం, కర్నూలు సిటీ : హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించడంలో పిహెచ్సీ, యుపిహెచ్సీ లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి వివిధ వైద్య, ఆరోగ్య అంశాలపై మెడికల్ ఆఫీసర్ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిహెచ్సి, లక్ష్మణ్ పేట, ఎమ్మిగనూరు, యుపిహెచ్సి హనుమాన్ నగర్, ఆదోని, యుపిహెచ్సి ఇందిరానగర్, ఆదోని హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను బాగా గుర్తించారని, మిగిలిన యుపిహెచ్సి, పిహెచ్సి కేంద్రాలు హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించడంలో కొంచెం వెనుకబడి ఉన్నారన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించకపోతే సకాలంలో సేవలు అందక ప్రసూతి, శిశు మరణాలకు దారి తీసే అవకాశం ఉంటుందన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించేందుకు అవసరమైతే ఆశా వర్కర్లకు, ఏ ఎన్ ఎం లను శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. గర్భవతులను రిజిస్టర్ చేయడం లో కోసిగి, పెద్ద తుంబళం, నందవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు బాగుందని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ లను, ఏ ఎన్ ఎం లను అభినందించారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలకు అందించే యాంటీ-నేటల్ కేర్ సేవలు తప్పనిసరిగా 100 శాతం పురోగతితో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి, నిర్ణీత కాలపట్టిక ప్రకారం ఆరోగ్య పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయి, బీపీ, బరువు, టీకాలు, పోషకాహారానికి సంబంధించిన సేవలు సమయానికి అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు ఎక్కువగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోసిగి లాంటి పిహెచ్సి లో ప్రసవాలు ఎక్కువగా జరుగుతుంటే, కృష్ణగిరి, తుగ్గలి, పోలకల్, మొలగవల్లి, నన్నూరు లాంటి పిహెచ్సి లలో నెలకు 2 లేదా 3 ప్రసవాలు జరగడం ఏంటని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ లను ప్రశ్నించారు.



మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర కేసులు ఎక్కడైనా నమోదైనట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇవ్వకుండా దాచినట్లయితే సమాజానికి తీవ్ర పరిణామాలకు దారి తీసే అవకాశం ఉంటుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నదికేరవాడి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో పుల్లయ్య...





నందవరం నవంబర్ 14 మన గలం న్యూస్ : నందవరం మండల పరిధిలో ని ఈరోజు నది కైరవాడి గ్రామం నందు స్వామిత్వ సర్వే ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో పుల్లయ్య పరిశీలించారు. వీటికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, ఇంటి కొలతలకు సంబంధించిన 9%ఖ% నోటీసులను గ్రామస్తులకు అందించారు. దీనితోపాటు పెద్దకొత్తిలి గ్రామం నందు త్రాగునీటి పైపులైన్ మరియు చిన్న కొత్తిల్లు నందు %ఎఎ% డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించడం అయినది. నాగులదిన్నె సచివాలయమును సందర్శించి సచివాలయ ఉద్యోగులకు పథకాల అమలు గురించి సూచనలు జారీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో నాగులదిన్నె, పెద్దకొత్తిలి,నది కైరవాడి పంచాయతీ కార్యదర్శిలు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైభవంగా కోటి దీపోత్సవం



మనగళం శ్రీశైలం : కార్తీకమాసోత్సవాల సందర్భంగా నాలగవ శుక్రవారమైన ఈ రోజు (14.11.2025) నవంబరు దేవస్థానం కోటిదీపోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆలయ ముందుభాగంలో గల గంగాధర మండపం వద్ద సాయంత్రం గం.6.00ల నుంచి ఈ కోటిదీపోత్సవం జరిపించబడుతోంది. ఇందుకోసం ప్రత్యేక వేదిక కూడా సిద్ధం చేయడం జరిగింది. కాగా ఈ దీపోత్సవానికి కావలసిన పూజాద్రవ్యాలనన్నింటినీ దేవస్థానమే సమకూరుస్తుంది. ముందుగా ఈ రోజు సాయంత్రం గం.5.00లకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవ చనకర్త డా.దీవి హయాగ్రీ వాచార్యుల వారిచే కోటిదీపోత్సవ విశేషాలు వివరించబడుతాయి. అనంతరం ప్రఖ్యాత నాట్యకళాకారిణి కుమారి లిక్షితాశ్రీ మరియు వారి బృందంచే సంప్రదాయ నృతం నిర్వహించబడుతుంది. తరువాత కోటిదీపోత్సవ ప్రత్యేక వేదికపై గం.6.30ల నుంచి శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులకు విశేష పూజలు, కోటిదీపోత్సవం జరిపించబడుతుంది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు దశహారతులుగా ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూర హారతి సమర్పించ బడుతాయి. దశవిధ హారతుల తరువాత పద్మశ్రీ పురస్కార గ్రహీత - మహాకవి - బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మవారిచే 'శ్రీశైలక్షేత్రం - కోటిదీపోత్సవం' అనే అంశంపై దివ్య ప్రవచన కార్యక్రమం నిర్వహించ బడుతుంది. చివరగా మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనంతో కోటిదీపోత్సవ కార్యక్రమం ముగించ బడుతుంది. కాగా వైదిక సంప్రదాయంలో దీపానికి ఎంతో ప్రాధాన్యం కల్పించబడింది. దీపజ్యోతిని యజ్ఞాగ్నికి సంకేతంగా చెబుతారు.ముఖ్యంగా జ్ఞానం, వెలుగు, ఉత్సాహం, ఆనందం, శాంతి మొదలైనవాటికి దీపాన్ని ప్రతీకగా భావిస్తారు. దీపారాధన వలన ఈ దివ్యగుణాలను పొందవచ్చునని కూడా చెప్పబడుతోంది. పరమేశ్వరునికి దీపజ్యోతిని సమర్పించడం వలన సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

## ఎన్ డి ఏ కూటమి విజయం...!

**- బీహార్ ఫలితాలే నిదర్శనం..!**
**- దేశమంతా మోదీ వెంటే...!**



మనగళం, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో మాజీ బీజేపీ మండల అధ్యక్షులు సురవరం వీరా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు...!

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, స్థిరత్వానికి ప్రతీకగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వాన్నే విశ్వసిస్తున్నారని తెలిపారు. మోదీ గారి విధానాలు, దూరదృష్టి, దేశ నిర్మాణంపై ఉన్న నిబద్ధత ప్రజల్లో అపార నమ్మకాన్ని కలిగించాయి. అందుకే ప్రజలు ప్రతిపక్షాలవైపు చూడకుండా, దేశాన్ని ముందుకు తీసుకెళ్లగల శక్తి మోదీగారిలోనే ఉందని మరోసారి తేల్చిచెప్పారు అని పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ప్రజల అభిప్రాయ దిశను మళ్లీ నిరూపించాయన్నారు...! ప్రధాని మోదీ బీహార్ అభివృద్ధిపై చూపిన ప్రత్యేక దృష్టితో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందడంతోపాటు, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. దేశాన్ని వికసిస్తున్న శక్తిగా తీర్చిదిద్దడంలో మోదీ గారి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని, బీహార్ ఫలితాలు ఆ విశ్వాసానికి మరొక ప్రతీకగా నిలిచాయని వీర రెడ్డి తెలిపారు....!

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# క్షుద్ర పూజలకు నిలయంగా మారిన ఆలూరు మార్కెట్ యార్డ్.

– గుర్తు తెలియని వ్యక్తులు పనే అంటున్న స్థానికులు.






( మనగళం, ఆలూరు ): మండల కేంద్రంలో స్థానికంగా ఉన్న ఆలూరు మార్కెట్ యార్డ్ లోని పరిసర ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలకు నిలయంగా మార్చుకున్నారు. అర్ధరాత్రి సమయంలో భయంకరమైనటువంటి క్షుద్ర పూజలు చేస్తూన్నారు. అక్కడే పనిచేస్తున్నటువంటి అధికారులు, హమాలీలు చూసి భయభ్రాంతులకు గురయ్యారు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో క్షుద్ర పూజలు చేయడం





ఇది మూడోసారి, క్షుద్ర పూజలలో టెంకాయ, నిమ్మకాయ, పసుపు, కుంకుమ, ఎర్ర బట్టతో తయారుచేసిన బొమ్మ చేసి పెట్టారు. అక్కడున్న స్థానికులు అంత కలిసి వాటన్నిటిని కాల్చివేశారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ సునీత ను వివరణ కోరగా, ఆఫీస్ విధుల్లో భాగంగా కర్నూలులో ఉన్నాను అని తెలిపారు. సిబ్బందికు ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని, ఇలా తెలిపారు. సివిల్ సప్లై గోడౌన్ మెట్లు నిర్మాణ పనులు చేస్తుండగా, రాళ్ల కుప్పలో గతంలో పూజ చేసిన వస్తువులు కనబడటం చూసి అక్కడున్న సిబ్బంది కాల్చిపారేశారు అని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల






మన గళండోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు. ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది చెరువు కట్టా... లేక చెత్త బుట్టా....?

– చూస్తూ నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు, పారిశుధ్య కార్మికులు.







(ఆలూరు మనగళం): ఆలూరు గ్రామ మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి చెరువు వర్షాలు ద్వారా నీరు నిండితే, భూగర్భ జలాలు పుష్కలంగా పెరిగి, గ్రామ ప్రజల అవసరాలకై బోర్లు ద్వారా చేతిపంపూలుతో ఊరంతా తాగు నీరు అందేది, పశువుల దాహం తిర్చేది, వ్యవసాయం కోసం రైతులు చెరువు కట్ట దిగువున నీరు విడుదల చేసుకొని, రెండు పంటలు గతంలో పండించేవారు. అలాంటి చెరువులో ముళ్లకంపలు, చెట్లు పెరిగి అటవీ ప్రాంతంగా మారింది. ఈ చెరువు కట్టమీద గత ప్రభుత్వంలో అమృత్ సరోవర్ ఇన్ ఆలూరు పథకంతో సీసీ రోడ్డు నిర్మించారు. ఆలూరు బస్టాండ్ దగ్గర నుండి మల్లప్ప గుడి వరుకు చెరువు కట్టపై రోడ్డు వేయడం జరిగింది. చెరువులో నీళ్లు చూస్తూ పొలాలకు వెళ్ళేవారు ఆహ్లాదంగా ప్రయాణం చేస్తారని రోడ్డు వేస్తే, బస్టాండ్ లో ఉండే స్థానిక చిరు వ్యాపారాస్తులు మరియు చికెన్ అంగడి వ్యాపారులు అందురు పక్కనే ఉన్న రహదారిపై మరియు చెరువు కట్టపై ఉన్న సిమెంటు రోడ్డుపై వ్యర్థాలు పారుపోస్తున్నారు.

పక్కనే కాలేజీలు, స్కూల్స్, బస్టాండు, గ్రామ ప్రజలు నివసించే చోట్ల వ్యర్థాలు ఇలా పారాయడం వల్ల, అక్కడ పందులు, కుక్కలు, మరియు పశువులు తిరుగుతూ, ఈగలు, దోమలు వల్ల ప్రజలకు రోగాలు వచ్చే అవకాశం ఉంది అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దుర్వాసనతో బస్టాండ్ వెనుక ఉన్న రోడ్డులో బడి పిల్లలు, పాదచారులు వెళ్లాలంటే భయపడుతున్నారు. పారిశుధ్య కార్మికుల కూడా బస్టాండ్లో కాంప్లెక్స్ లలో వ్యాపారులు ఇచ్చే పరితోషకంపై ఉన్న శ్రద్ధ, పేరుకుపోయిన చెత్త చేదారంపై ద్రుష్టి ఉంచాలని మనవి చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పారిశుద్ధ కార్మికులతో వెంటనే ఈ చెత్తను తొలగించాలని గ్రామ ప్రజలు కోరారు.

# ప్యాపిలి లో బాలల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల





మన గళంప్యాపిలి బాలల దినోత్సవం సందర్భంగా ఈ రోజు ప్యాపిలి పట్టణంలోని శివ సాయి పాఠశాల చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారితో ఆనందంగా సమయాన్ని గడిపిన డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, మన ఇళ్ల ఆనందం, సమాజానికి వెలుగు అని అన్నారు. ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, అవకాశాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పిల్లలు చదువులో, క్రీడల్లో, సంస్కారాలలో ముందుకు సాగాలని ఆశీర్వదించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ రద్దుచేయాలి.


– కోటి సంతకాల సేకరణలో..ఎమ్మెల్యే వీరుపాక్షి.





( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గం, దేవనకొండ మండలం, పి.కోటకొండ గ్రామంలో వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న, ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి. అదేవిధంగా ఆలూరు ఏమ్మెల్యే బుసినే విరుపాక్షి సమక్షంలో గ్రామ అనుబంధ విభాగల కమిటీ నియమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు, కో కన్వీనర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# బాలసదన్‌ను తనిఖీ చేసిన జేసీ



మనగళం, కల్లూరు : జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ శుక్రవారం కల్లూరు మండలం, పెద్దపాడు బాలసదన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాల సదనం హాస్టల్, కిచెన్, వాష్‌రూమ్‌లను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగారు. బాలసదన్‌ను శుభ్రంగా, చక్కగా ఉంచాలని, నిబంధనల ప్రకారం డైట్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ బాలసదనం ఇన్‌చార్జ్‌ను ఆదేశించారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి అన్నదానానికి భారీ విరాళం



మనగళం శ్రీశైలం : శ్రీ వి. పెద్ద సుబ్బారెడ్డి, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారు ఈ రోజు ( 14.11.2025)న అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని డిప్యూటీ కార్యనిర్వహణాధికారి శ్రీ ఆర్. రమణమ్మ, పర్యవేక్షకులు పి. దేవికకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310